https://teluguislam.net



# సమాధుల్లో శరీరాలు ఏ స్థితిలో ఉంటాయి?

## 140వ అంశం :

దైవప్రవక్తల దేహాలు సమాధుల్లో ప్రళయం వరకూ సురక్షితంగా ఉంటాయి.

عَنْ أَوْسِ بْنِ أَوْسٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( إِنَّ مِنْ أَفْضَلِ أَيَّامِكُمْ يَوْمَ الْجُمُعَةِ فِيْهِ خُلِقَ آدَمُ ، وَفِيْهِ قُبِضَ ، وَفِيْهِ النَّفْخَةُ ، وَفِيْهِ الصَّعْقَةُ ، فَأَكْثِرُوْا عَلَيَّ مِنَ الصَّلَاةِ فِيْهِ فَإِنَّ صَلَاتَكُمْ مَعْرُوْضَةٌ عَلَيَّ )) قَالَ : قَالُوْا يَا رَسُوْلَ اللّٰهِ ﷺ ! وَكَيْفَ تُعْرَضُ صَلَاتُنَا عَلَيْكَ وَقَدْ أَرِمْتَ ؟ قَالَ يَقُوْلُوْنَ بَلِيْتَ فَقَالَ : (( إِنَّ اللّٰهَ عَزَّوَجَلَّ حَرَّمَ عَلَى الْأَرْضِ أَجْسَادَ الْأَنْبِيَاءِ )) رَوَاهُ أَبُوْ دَاوُدَ (صحيح)

హజ్రత్ ఔస్ బిన్ ఔస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: రోజులన్నిటిలో జుమారోజు అత్యుత్తమమైనది. ఆ రోజు ఆదం (అలైహిస్సలాం) పుట్టించబడ్డారు. ఆ రోజే తిరిగి లేపబడే ఆజ్ఞ అవుతుంది. కనుక ఆ రోజు మీరు నా కోసం అతి ఎక్కువగా దరూద్ పఠించండి. మీ దరూద్‌లు నాకు సమర్పించబడతాయి.

అది విని అనుచరులు "దైవప్రవక్తా! అప్పటికి మీ ఎముకలు కూడా కృశించిపోయి ఉంటాయి (లేక) మీ శరీరం మట్టిలో కలిసిపోయి ఉంటుంది కదా! మరి మా దరూద్‌లు మీకు ఎలా సమర్పించబడతాయి?" అని సందేహపడ్డారు. అందుకాయన "అల్లాహ్ దైవప్రవక్తల దేహాలను భూమికొరకు నిషిద్ధం చేశాడు" అని చెప్పారు.

(అబూదావూద్ - సహీహ్)[1]

## 141వ అంశం :

మహాత్ములు, సదాచారులు, అమరవీరుల్లో ఎవరి దేహాలు ఎంతకాలం వరకు సురక్షితంగా ఉండాలని అల్లాహ్ తలుస్తాడో అవి అంతకాలం మట్టి ప్రభావం నుంచి సురక్షితంగా ఉంటాయి.

عَنْ هِشَامِ بْنِ عُرْوَةَ رَحِمَهُ اللّٰهُ عَنْ أَبِيْهِ لَمَّا سَقَطَ عَلَيْهِمُ الْحَائِطُ فِيْ زَمَانِ الْوَلِيْدِ بْنِ عَبْدِالْمَلِكِ أَخَذُوْا فِيْ بِنَائِهِ فَبَدَتْ لَهُمْ قَدَمٌ فَفَزِعُوْا وَظَنُّوْا أَنَّهَا قَدَمُ النَّبِيِّ ﷺ فَمَا وَجَدُوْا أَحَدًا يَعْلَمُ ذٰلِكَ حَتّٰى قَالَ لَهُمْ عُرْوَةُ : لَا وَاللّٰهِ ! مَاهِيَ قَدَمُ النَّبِيِّ مَا هِيَ إِلَّا قَدَمُ عُمَرَ رَضِيَ اللّٰهُ عَنْهُ . رَوَاهُ الْبُخَارِيُّ (1)

---

1) అల్‌బాని గారి సహీహ్ సునన్ అబూదావూద్ మొదటి సంపుటి 925వ హదీసు.

https://teluguislam.net



హజ్రత్ హిషామ్ బిన్ ఉర్వా (రహ్మాలై) తన తండ్రి నుండి చేసిన కథనం వలీద్ బిన్ అబ్దుల్‌మలిక్ హయాంలో ఒకసారి ఆయిషా (రజి-అన్‌హా) గారి కుటీరపు గోడ పడిపోయింది. దాన్ని పునర్నిర్మించినప్పుడు ఒక కాలు కనిపించింది. దాన్ని చూసి జనం అది దైవప్రవక్త కాలు అనుకున్నారు. కాని వారిలో ఎవరికీ దైవప్రవక్త కాలును గుర్తుపట్టడంలో నమ్మకమైన జ్ఞానం లేదు. ఆఖరికి (ఆయిషాగారి సోదరి కుమారుడు అయిన) ఉర్వా (రజి) ప్రజలకు 'దైవసాక్షి! ఇది దైవప్రవక్త కాలు కాదు. ఉమర్ కాలు' అని చెప్పారు. (బుఖారీ)[1]

## 142వ అంశం :

ఉహుద్ యుద్ధంలో అమరగతులైనవారి దేహాలు నలభైఆరు సంవత్సరాల తర్వాత కూడా మునుపటిలాగే చెక్కు చెదరకుండా కనిపించాయి.

عَنْ عَبْدَ الرَّحْمٰنِ ابْنِ اَبِیْ صَعْصَعَةَ رَحِمَهُ اللّٰهُ اَنَّهُ بَلَغَهُ اَنَّ عَمْرَو بْنَ الْجَمُوْحِ وَ عَبْدَاللّٰهِ بْنِ عَمْرٍو الْاَنْصَارِیَّیْنَ ثُمَّ السَّلَمِیَّیْنَ كَانَا قَدْ حَفَرَ السَّیْلُ مِنْ قَبْرَیْهِمَا وَكَانَ قَبْرَاهُمَا مِمَّا یَلِی السَّیْلَ وَكَانَ فِیْ قَبْرٍ وَّاحِدٍ وَّهُمَا مِمَّنِ اسْتُشْهِدَ یَوْمَ اُحُدٍ فَحُفِرَ عَنْهُمَا لِیُغَیَّرَا مِنْ مَكَانِهِمَا فَوُجِدَا لَمْ یَتَغَیَّرَا كَاَنَّهُمَا مَاتَا بِالْاَمْسِ وَكَانَ اَحَدُهُمَا قَدْ جُرِحَ فَوَضَعَ یَدَهُ عَلٰی جُرْحِهٖ فَدُفِنَ وَهُوَ كَذٰلِكَ فَاُمِیْطَتْ یَدُهُ عَنْ جُرْحِهٖ ثُمَّ اُرْسِلَتْ فَرَجَعَتْ كَمَا كَانَتْ وَكَانَ بَیْنَ اُحُدٍ وَبَیْنَ یَوْمِ حُفِرَ عَنْهُمَا سِتٌّ وَ اَرْبَعُوْنَ سَنَةً . رَوَاهُ مَالِكٌ

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూ సాసా (రహ్మాలై) కథనం: అమ్ర్ బిన్ జుమూహ్, అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ అన్సారీ సలమ్ (రజి) లిద్దరూ ఉహుద్ యుద్ధంలో అమరగతులయ్యారు. ఆ తర్వాత ఒకసారి వరదతాకిడికి వారి సమాధి కూలిపోయింది. కాస్తయితే నీళ్లతోపాటు సమాధి కూడా కొట్టుకుపోయేది. అప్పుడు వారి శవాలను వేరేచోట పూడ్చిపెట్టే ఉద్దేశ్యంతో సమాధిని త్రవ్వటం జరిగింది. చూస్తే వారిద్దరి శవాల్లో ఎలాంటి మార్పూ రాలేదు. వారు నిన్ననే అమరగతులైనట్లు అనిపించింది. వారిరువురిలో ఒకాయనకు గాయం అయింది. ఆయన (నొప్పితో) తన చెయ్యి గాయం మీద పెట్టుకున్నాడు. ఆయన్ని (వేరేచోట) పూడ్చిపెట్టినప్పుడు జనం ఆయన చెయ్యి సరిగ్గా పెడితే అది మళ్లీ అక్కడికే పోయింది. ఈ సమాధి త్రవ్వకం సంఘటన ఉహుద్ సంగ్రామం జరిగిన నలభైఆరు సంవత్సరాల తర్వాత జరిగినది. (మాలిక్)[2]

---

1) కితాబుల్ జనాయెజ్ బాబు మా జాఅ ఫీ ఖబ్‌రిన్నబియ్యి (సల్లం)

2) కితాబుల్ జిహాద్, బాబుద్దఫ్‌ని ఫీ ఖబ్‌రిన్ వాహిదిన్ మిన్ జరూరతిన్

https://teluguislam.net



## 143వ అంశం :

దైవప్రవక్తలు కాకుండా ఇతర ప్రజల మృతదేహాల్లో వెన్నముక తప్ప మిగిలిన శరీరమంతా మట్టి తినేస్తుంది.

عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( لَیْسَ شَیْءٌ مِنَ الْاِنْسَانِ اِلَّا یَبْلٰی اِلَّا عَظْمًا وَاحِدًا وَهُوَ عَجْبُ الذَّنَبِ وَمِنْهُ یُرَكَّبُ الْخَلْقُ یَوْمَ الْقِیَامَةِ.)) رَوَاهُ ابْنُ مَاجَةَ (1) (صحیح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మనిషి శరీరంలో ఒక ఎముక తప్ప మిగతా శరీరమంతా మట్టిలో కలిసిపోతుంది. అది వెన్నముక. ప్రళయదినాన మనిషి (దాంతోనే) మళ్ళీ పుట్టించబడతాడు.

(ఇబ్నెమాజా-సహీహ్)[1]



1) కితాబుజ్జుహద్ బాబుజిక్రిల్ ఖబ్రి వల్ బలా (2/3441)